## యాదవుల సమగ్రాభివృద్ధికై కృషి చేస్తా..

- కూరాకుల నాగభూషణం యాదవ్..
- తెలంగాణ యాదవ మహాసభ నూతన జిల్లా అధ్యక్షులుగా కూరాకుల
- మహిళా జిల్లా కన్వీనర్ గా చిత్తారి ఇందుమతి యాదవ్..
- కార్యదర్శిగా గుమ్మా రోశయ్యఏకగ్రీవ ఎన్నిక..

4



కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 26 జనవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# నేడే నాలుగు పథకాలు ప్రారంభం..

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా

హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

లక్షల్లో దరఖాస్తులు వచ్చినందున రేపటి నుంచి మార్చి వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది. ఈ నాలుగు పథకాలు రేపు ప్రతి మండలంలో ఒక గ్రామంలో నూరు శాతం అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. భూమిలేని నిరుపేద, ఉపాధి హామీ పథకంలో 20 రోజులపాటు పనిచేసిన వారందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామని భట్టి విక్రమార్క అన్నారు. నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ మిగతా 2లో..




## ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

- పాత కలెక్టరేట్ నుంచి పాత బస్టాండ్ వరకు ఓటర్ చైతన్య ర్యాలీ
- శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహణ

2




## జనవరి 27న సమ్మె నోటీస్

- హైదరాబాద్ బస్ భవన్‌కు కార్మికులు తరలిరావాలి!
- రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు

5






## ప్రజలు ఓడించినా మీ బుద్ధి మారదా..?

- ప్రభుత్వ పథకాలపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం...
- విలేకరుల సమావేశంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ధ్వజం
- మీ మాయ మాటలు ప్రజలు నమ్మరని ఎద్దేవా

3

## వైరాలో హైదరాబాద్ తరహా వైడ్రా ఏర్పాటు చేయాలి

- చెరువులు, ప్రభుత్వ భూములు కాపాడాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు






వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

వైరా పరిధిలో చెరువులు కుంటలు, ప్రభుత్వ భూములు కాపాడేందుకు హైదరాబాద్ తరహా వైడ్రా ఏర్పాటు చేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ పరిధిలో కబ్జాలకు గురి అయిన చెరువులు , ప్రభుత్వ భూములు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ తోపాటు వందల ఎకరాల ప్రభుత్వ భూములు, చెరువులు భూములు కబ్జా చేసి నీటి నిల్వ సామర్థ్యం తగ్గి చివరి భూముల పంటలకు నీరు అందడం లేదు అన్నారు, కోట్ల రూపాయలు విలువచేసే భూములు కబ్జా చేసి విక్రయం చేస్తున్నారు అని అన్నారు, ప్రైవేట్ వ్యక్తులు నుంచి ప్రభుత్వ భూములు కాపాడేందుకు హైదరాబాద్ తరహా వైడ్రా ఏర్పాటు చేయాలి అని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు, సంక్రాంతి నర్సయ్య, వడ్లమూడి మధు, పాసంగులపాటి రవి, మోదుగు వెంకట్, ఖాసిం, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చీటి సకలమ్మకు ఎంపీ రవిచంద్ర నివాళి





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అక్క చీటి సకలమ్మ మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.ఎంపీ రవిచంద్ర ఆమె మృతి వార్త తెలిసిన వెంటనే రాజ్యసభలో తన సహచర సభ్యులు దీవకొండ దామోదర్ రావుతో కలిసి మేడ్చల్ మండలం మునీరాబాద్ సుభిషి ఫారెస్ట్ ఏడ్జ్ విల్లాస్ వెళ్లి సకలమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.సకలమ్మ కుమారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను ఎంపీలు రవిచంద్ర, దామోదర్ రావులు పరామర్శించారు,తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు తదితర ప్రముఖులతో కలిసి రవిచంద్ర, దామోదర్ రావులు ఆమె అంతిమయాత్రలో పాల్గొని, అంత్యక్రియలకు హాజరై సకలమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# నేడే నాలుగు పథకాలు ప్రారంభం..

(మొదటిపేజీ తరువాయి..)

భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు ఈ పథకాలను నేడు జనవరి 26న లాంచనంగా ప్రారంభించ బోతున్నాము అనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులు తీసుకొని అర్హులందరికీ లబ్ధి చేకూర్చాలనేదే మా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. లక్షలాది సంఖ్యలో వచ్చిన దరఖాస్తులను క్రోడీకరించి జనవరి 26న అత్యంత పరమ పవిత్రమైన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు ఈ సంక్షేమ పథకాల అమలును ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని నూరు శాతం ఆ గ్రామంలో ఈ నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేస్తామ ని తెలిపారు. లక్షలాదిగా వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్లలో ఎంట్రీ చేసి అర్హులను గుర్తిస్తామని, మార్చి మాసం వరకు ఈ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా, భూమిలేని నిరుపేద, 20 రోజులపాటు ఉపాధి హామీ పనికి వెళ్లిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి ఉదాత్త ఉన్నతమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం సంక్షేమ రాజ్యం అని తెలిపారు.

# చదువుకు పేదరికం అడ్డుకాదు..

- ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు: గుండాల కృష్ణ
- ఘనంగా ఆర్జేసి జూనియర్ కళాశాల ఫెయిర్ వెల్ వేడుకలు






ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

చదువు కు పేదరికం అడ్డుకాదని, నిర్దిష్ట ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు అని ఎస్ బిఐటి, ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ పేర్కొన్నారు.ఖమ్మం నగరంలోని ట్రంక్ రోడ్ ప్రాంతం లో గల ఆర్జేసి జూనియర్ కళాశాల ఫెయిర్ వెల్ డే వేడుకలు శని వార%శీ% స్థానిక ఎం.బి. గార్డెన్స్ ఫంక్షన్ హాలులో ఉత్సాహ పూరిత వాతావరణం లో విద్యార్థుల కేరింతల నడుమ ఉల్లాసం గా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంబించారు. ప్రణాళిక తో ముందుకు సాగితే దేనినైనా సాధించ వచ్చు అన్నారు. 26 సంవత్సరాల క్రితం మంచి ఉద్దేశ్యం తో ప్రారంభించ బడిన ఆర్జేసి కళాశాల అనేక విజయాలు సాధించి%శీ%దని తెలిపారు. తమ కళాశాలలో విద్యను అభ్యసించి సైంటిస్టులు గా, బ్యాంకర్లు గా ప్రభుత్వ ఉద్యోగులు గా, క్రీడాకారులుగా, కళాకారులుగా దేశ, విదేశాల్లో స్థిర పడిన వారు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. ఇది తమకు గర్వకారణం అని పేర్కొన్నారు. అంతే కాకుండా తమ కళాశాలలు సామాజిక కార్య క్రమాలలో కూడా అగ్రభాగాన ఉంటాయన్నారు. ఈ అంశాలకు అంకిత భావం, అనుభవం ఉన్న తమ అధ్యాప కులే కారణమన్నారు. విద్యార్థులు చదువును ఇష్టపడి చదివితే దేనినైనా సాధించ వచ్చు అని అన్నారు. పేదరికం, తెలివి చదువుకి అడ్డు కానే కాదు అన్నారు. నిరుపేద కుటుంబాలలో, తెలివి తక్కువ గా ఉన్న ఎంతోమంది విద్యార్థులు ఐఎ ఎస్ లుగా, ఇతర ఉన్నత అధికారులుగా స్థిర పడ్డారని తెలిపారు. దీనికి పట్టుదల తో కూడిన కృషే కారణమని తెలిపారు. ప్రస్తుత సంవత్సర విద్యా ర్థులు కూడా ఆ ఒరవడిని కొనసాగించి జీవితంలో స్థిర పడి తల్లిదండ్రుల కలలు నెరవేర్చే వారిగా తయారు కావాలని సూచిం చారు. విద్యార్థులు చదువుకునేందుకు తన సహాయ సహకారాలు ఎల్ల వేళలా ఉంటాయని స్పష్టం చేశారు.దీనిలో భాగంగా పలువిభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన క్లాసికల్, వెస్టన్,బ్రేక్,గ్రూప్, సోలో తదితర డ్యాన్సులు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఆర్జేసి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీపతి, ఇంచార్జీ, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు బలమైన ఆయుధం

- పాత కలెక్టరేట్ నుంచి పాత బస్టాండ్ వరకు ఓటర్ చైతన్య ర్యాలీ
- శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహణ






ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

జిల్లాలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాల (పాత కలెక్టరేట్) నుంచి పాత బస్టాండ్ వరకు ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ ఓటర్ చైతన్య ర్యాలీ విజయవంతంగా జరిగింది. ర్యాలీ ముగింపు సందర్భంగా పాత బస్టాండ్ ఏరియాలో మానవ హారం నిర్వహించి ఓటు హక్కు గొప్పతనాన్ని అధికారులు వివరించారు. అనంతరం శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు నిర్వహిం చారు. ఈ వేడుకలలో సీనియర్ సిటిజెన్ల కు సన్మానం చేశారు. ఓటుహక్కు ప్రాముఖ్యతపై పాఠశాలల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అధికారులు మెమెంటో, సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, జిల్లా క్రీడలు, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికు మార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓడించినా మీ బుద్ధి మారదా..?

- ప్రభుత్వ పథకాలపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం...
- విలేకరుల సమావేశంలో పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ధ్వజం
- మీ మాయ మాటలు ప్రజలు నమ్మరని ఎద్దేవా

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను ప్రజా రంజక పాలన అందిస్తున్న ప్రభుత్వంపై కొంతమంది బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారు ఈరోజు వారందరికీ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నుంచి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గా చెపుతున్న కాంగ్రెస్ పార్టీ ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలుపరిచిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్షల కోట్లు అప్పులు చేసి కష్టాన్ని దివాలా పరిస్థితి తీసుకెళ్లి ఈరోజు రాష్ట్రాన్ని పదేళ్ల పరిపాలనలో పూర్తిగా ధ్వంసం చేసినారు ఆ ధ్వంసకాండ నుంచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇచ్చుకుంటూ



మీరు అప్పులకు ప్రతినెల వడ్డీలు చెల్లిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుకుంటూ ప్రజలకు పథకాలు అందించుకుంటూ ముందుకు నడుస్తుంది అలాంటి ప్రభుత్వంపై టిఆర్ఎస్ నాయకులు ద్వంద వైఖరితో మాట్లాడడం గ్రామసభల్లో ప్రజలను రెచ్చగొట్టడం ప్రజలకు సంక్షేమ పథకాలు అనకొండ చేయడం అనేక గందరగోళాలని సృష్టిస్తున్నారు తస్మాత్ జాగ్రత్త మీ అందరికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రజలు బుద్ధి చెప్పారు అయినా మీరు మారట్లేదు ఇకనైనా ఇలాంటి చిల్లర రాజకీయాలు మానేసి ప్రజలకు ఏం కావాలో ప్రజలకు ఏం అవసరమో తెలుసుకొని మెలగాలని హితవు పలికారు. అనంతరం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పొట్ల నాగేశ్వరరావు గారు మాట్లాడు తూ.. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు కలిసి కట్టుగారెండు కళ్ళలాగా పనిచేస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధిని మొదటి స్థానంలో వునదలి ఆర్థిక లోటు వున్న కానీ వాటిని అధిగమించి ముందుకు సాగుతున్న రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గాలి మాటలు మాట్లాడుతున్నారు అని మండిపడ్డారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ... రాష్ట్ర పరిస్థితిని పదేళ్ల పరిపాలనలో అతలాకుతలం చేసే ఆర్థికంగా దెబ్బతీసే రాష్ట్రాన్ని దోచుకు తిన్న టిఆర్ఎస్ నాయకులు ఈరోజు కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను రాష్ట్ర అభివృద్ధిని చూసి మింగుడు పడక కారు కూతలు కూస్తున్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించి నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు టీపీసీసీ సభ్యులు, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు,కామేపల్లి పీఏసీఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ఐఎన్ టీయూసీ, మహిళా, సేవాదళ్, మైనారిటీ జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,జిల్లా ఐఎన్ టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ వై పాషా, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఐఎన్ టీయూసీ, ఓబీసీ సెల్ అధ్యక్షులు నరాల నరేష్,బాణాల లక్ష్మణ్, పర్వత శ్రీనివాస్తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించాలి...

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ
- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్ల ప్రతిజ్ఞ

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఎన్నికలలో ఓటు హక్కుని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో









పాల్గొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ఎన్నికల కమీషన్ సీఈఓ అందించిన సందేశాన్ని ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శిం చారు. ఈ సందర్భంగా అందరితో ఓటు హక్కు వినియోగం సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మన దేశంలో కులం, మతం, ప్రాంతం, వర్గం, భాష, పేదరికం, ధనికులు అనే అంతరం లేకుండా అందరికీ సమానంగా ఓటు హక్కును కల్పించడం జరిగిందని అన్నారు. ఓటు ప్రాముఖ్యతను మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా జాతీయ ఓటర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, మనమంతా ప్రతిసారి ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరికీ రాజ్యాంగ ఫలాలు దక్కాలి..

- ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

భారత రాజ్యాంగం ప్రపంచంలో కెల్లా అతిపెద్ద, విలువలతో కూడిన రాజ్యాంగం అని ఇలాంటి రాజ్యాంగం అమల్లోకి వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిన నేపథ్యంలో... దేశంలోని ప్రతి ఒక్కరికీ రాజ్యాంగఫలాలు అందాలనీ, రాజ్యాంగం సూచించినట్టుగా మనుషులంతా ఒక్కటే నన్న సూక్తి పరిఢవిల్లాలని ఖమ్మం మాజీ ఎంపీ బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. రాజ్యాంగ ఫలాలు అందరికీ దక్కినపుడే



సమసమాజం నిర్మాణం జరుగుతుందని అన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా యావత్ ప్రజలందరూ గణతంత్ర దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జరుపుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ఆయన శు భాకాంక్షలు తెలిపారు. మన రాజ్యాంగం కల్పించిన మానవహక్కులు మన పౌరులందరికీ సమాన హక్కులు, స్వేచ్ఛను రాజ్యాంగ ం ద్వారా అందించారని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, దేశ అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు కృషి చేయాలని అన్నారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ భద్రత, ఐక్యత, సమగ్రతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. "మన రాజ్యాంగ నిర్మాతల దృఢ సంకల్పం, త్యాగాలు మనకు మార్గదర్శకాలని, ఈ గణతంత్ర దినోత్సవం మనందరికీ స్ఫూర్తి కలిగించాలి" అని నామ నాగేశ్వరరావు ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని ఈ దేశ సమైక్యత సమగ్రతను కాపాడాలని కోరారు.

# ఎంపీ వద్దిరాజు స్ఫూర్తితో మామిడి చేయూత



**కే సముద్రం, కెరటం న్యూస్ ప్రతినిధి**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్ఫూర్తితో లయన్ మామిడి అశోక్ సొంతూరు పాఠశాలకు చేయూతనిచ్చారు. ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం అధ్యక్షుడు, లయన్ మామిడి అశోక్ తన సొంతూరు అయ్యగారి పల్లెలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కూర్చోవడానికి చిన్న కుర్చీలు, వాటర్ బాటిల్స్, ఆట వస్తువులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మామిడి అశోక్ మాట్లాడుతూ,ఎంపీ రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అవసరమైన కుర్చీలు, వాటర్ బాటిల్స్, ఆట వస్తువులు అందించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి విద్యార్థుల అవసరాలను తెలుసుకుని పాఠశాలకు చేయూతనిచ్చిన మామిడి అశోక్, లయన్స్ క్లబ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వాణి, శ్రీరామ్ కవిత, మామిడి సోమయ్య, లయన్స్ క్లబ్ సభ్యులు కటకం చంద్రశేఖర్, చిర్రా ఏకాంతం ,యర్నం శ్రీరాములు, బెజ్జం ప్రేమ్, చింత కరుణాకర్, బొల్లు సంపత్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# మైనారిటీ ఉద్యోగుల సనస్యలపై ఐక్యంగా పోరాడుదాం



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్ ప్రతినిధి**

నూతనంగా ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన గుంటుపల్లి శ్రీనివాస్,కొణిదెన శ్రీనివాస్ (బుల్లెట్ శ్రీను)కు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగ సంఘం ఖమ్మం జిల్లా శాఖ పక్షాన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ కే హసన్ , సయ్యద్ జిలాని...ఈ సందర్భంగా, రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సంఘం జిల్లా బాధ్యులు మాట్లాడుతూ, మైనారిటీ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, ఉద్యోగుల సంక్షేమముకై కలిసి పనిచేద్దామని టీఎన్జీవోస్ జిల్లా నూతన బాధ్యులకు కరచాలనం అందించారు. ఈ కార్యక్రమం లో టీఎన్జీవోస్ వైస్ ప్రెసిడెంట్ ఎర్ర రమేష్, కరం సింగ్, టీఎన్జీవోస్ ఖమ్మం టౌన్ ప్రెసిడెంట్ రమణ యాదవ్, రాష్ట్ర మైనారిటీ ఉద్యోగుల సంఘం కోశాధికారి రహీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హాసన్ పాషా, అసోసియేట ప్రెసిడెంట్ అక్బర్ బాషా, వైస్ ప్రెసిడెంట్ ఎండ్ అస్లాం ఖాన్, యాకుబ్ పాషా, ప్రెస్ %ఱ% పబ్లిసిటీ సైదులు, ఐటీ సెక్రటరీ గాఫూర్, ఎండ్ రహీంద్దీన్, శంకర్, ముక్యూత్, రవి పాల్గొన్నారు.

## పెనుబల్లిలో కాసాని ఐలయ్య విప్లవ జోహార్లు




పెనుబల్లి, కెరటం న్యూస్

సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ ఐలయ్య ఆకస్మిక మృతికి శనివారం పెనుబల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు వివిఎం బంజరలోని చలమాల సూర్యనారాయణ భవన్లో ఐలయ్య చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో చిత్రపటానికి పూలమాలవేసి సిపిఎం సీనియర్ నాయకులు మామిళ్ళ వెంకటేశ్వర్లరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతం నుండి వ్యవసాయ కూలీలు రైతుల సమస్యల కోసం పోరాడుతూ సిపిఎం పార్టీ కార్యకర్తగా రాష్ట్ర కమిటీ సభ్యునిగా పార్టీ అభివృద్ధికి జీవితాంతం కృషి చేశారని కొనియాడారు సుజాతనగర్ గ్రామపంచాయతీలో ఏడుసార్లు సిపిఎం పార్టీ సర్పంచ్‌గా గెలిపించుకున్నారని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీ జిల్లా కార్యదర్శిగా పేద ప్రజలు వ్యవసాయ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు గొర్రెల మేకల పెంపకం దారుల సమస్యల మీద మిలిటెంట్ పోరాటం నిర్వహించిన పోరాట యోధుడు కామ్రేడ్ కాసాని ఐలయ్యని పేర్కొన్నారు కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కండే సత్యం తడికమళ్ళ చిరంజీవి చలమాల నరసింహారావు నల్లమల ప్రతాప్ చిలక రామచంద్రుడు కొప్పుల వెంకటేశ్వరరావు జువ్వ వెంకటేశ్వర్లు నాగ బాలకృష్ణ పాల్గొన్నారు.

## కాసాని ఐలయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నిబద్ధత గల కమ్యూనిస్టు నేత పేదల పక్షపాతి కామ్రేడ్ కాసాని ఐలయ్య గారి మరణం అత్యంత బాధాకరమని వారి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కాసాని ఐలయ్య ప్రజలకు ఎనలేని సేవలు అందించి అనేక ప్రజా ఉద్యమాలను నిర్మించారని లింగాల రవికుమార్ తెలిపారు వారికి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగుతామని లింగాల తెలిపారు.

## కాసాని ఐలయ్య మృతికి పోట్ల శ్రీనివాసరావు సంతాపం

కొణిజర్ల, కెరటం న్యూస్ ప్రతినిధి



సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు, ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాని ఐలయ్య కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందారు. వారి మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు ఒక ప్రకటన ద్వారా సంతాపం వ్యక్తం చేశారు. వారి మరణం బాధాకరమని వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని పోట్ల శ్రీనివాసరావు గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

# నూతన పథకాల ప్రారంభోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు....

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో



అర్హులైన వారందరికీ లబ్ది చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవం లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితాను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరగాలని, నాలుగు పథకాలకు సంబంధించి లబ్ధిదారులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్దిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి గారి సందేశాన్ని ప్రతి గ్రామంలో ప్రదర్శించాలని సీఎస్ అన్నారు. నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్దిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్దిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డి.ఆర్.డి.ఓ. సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.

# యాదవుల సమగ్రాభివృద్ధికై కృషి చేస్తా..

- కూరాకుల నాగభూషణం యాదవ్..
- తెలంగాణ యాదవ మహాసభ నూతన జిల్లా అధ్యక్షులుగా కూరాకుల
- మహిళా జిల్లా కన్వీనర్ గా చిత్తారి ఇందుమతి యాదవ్..
- కార్యదర్శిగా గుమ్మా రోశయ్యఏకగ్రీవ ఎన్నిక..

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్ చైర్మన్ లలో, పార్టీ పదవులలో యాదవులకు సముచిత స్థానం కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వంలో మంత్రివర్గంలో యాదవులకు అవకాశం కల్పించాలని, ఖమ్మం జిల్లాలో యాదవుల అభివృద్ధి కోసం సమీకృత గొర్రెల మార్కెట్ కు కేటాయించిన నాలుగున్నర ఎకరాల భూమిని వేరే అవసరాల కోసం కేటాయించడాన్ని విరమించుకొని యాదవులకే కేటాయించాలని తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కూరాకుల నాగభూషణం యాదవ్ పేర్కొన్నారు. ఈరోజు ఖమ్మం లో రోటరీ నగర్ లో మార్కస్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ మహాసభలో నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కూరాకుల నాగభూషణం యాదవ్, కార్యదర్శిగా






గుమ్మా రోశయ్య యాదవ్, మహిళా విభాగం జిల్లా కన్వీనర్ గా చిత్తారి ఇందుమతి యాదవ్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కూరాకుల నాగభూషణం యాదవ్ మాట్లాడుతూ యాదవుల సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తానని యాదవుల అభివృద్ధి కోసంరాజు లేని పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో యాదవ సంఘం నాయకులు పగడాల నాగరాజ్ యాదవ్, పుచ్చకాయల వెంకటేశ్వర్లు యాదవ్, మేకల సుగుణ రావు యాదవ్, బారి. మాల్సూర్ యాదవ్,చక్కిలాల మోహన్రావు యాదవ్, ముక్కాల కమల యాదవ్, కూరాకుల వలరాజు యాదవ్, ఎర్రబోయిన గోవిందరావు యాదవ్, చావలి నాగరాజు యాదవ్, గోసు వీరభద్రం యాదవ్, దూదిపాల రాంబాబు యాదవ్, మూడుముంతల గంగరాజు యాదవ్, కోడి లింగయ్య యాదవ్, సారిక రాము యాదవ్,ఇమ్మడి తిరుపతిరావు యాదవ్, రాసాల మోహన్ రావు యాదవ్ ,ఇడల వెంకటేశ్వర్లు యాదవ్, ఉమా శంకర్ యాదవ్, మీగడ శ్రీను యాదవ్,ధనియాకుల వీరస్వామి యాదవ్, అమరబోయిన వీరబాబు యాదవ్, చింతలచెరువు శ్రీనివాస్ యాదవ్, తెలగొర్ల లింగస్వామి యాదవ్, దాసరి వెంకన్న యాదవ్, భారీ సురేష్ యాదవ్,పొదిల పాపారావు యాదవ్, దొంగల తిరుపతిరావు యాదవ్, చిలకల వెంకటేశ్వర్లు యాదవ్, తంగెళ్ళ ఉపేందర్ యాదవ్, కొర్లపాటి నాగేశ్వరరావు, దూదిపాల నరసింహారావు, కర్రీ కుటుంబరావు,మార్గం శ్రీనివాస్ యాదవ్, సారిక పాపారావు యాదవ్, జెట్టి రామారావు యాదవ్, మద్దబోయిన భాస్కర్ యాదవ్తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల పథకంలో సవరణలు చేయాలి

- **ఖమ్మంలో బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరైన ఆర్టీసి కార్మికులు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ బస్సుల పథకంలో ఆర్టీసీలకు అనుకూలమైన సవరణలు చేయాలంటూ రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా ఖమ్మం డిపోలో రెండో రోజు ఆర్టీసీ ఉద్యోగులు,కార్మికులు బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. శనివారం ఉదయం మొదటి షిప్టు నుండే స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(సిఐటియు అనుబంధం),స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టియుసి అనుబంధం) సంఘాల ఆధ్వర్యంలో డిమాండ్ బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం డిపో వద్ద జరిగిన కార్యక్రమంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు (సిఐటియు) మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం



అమలు చేస్తున్న విద్యుత్ బస్సుల పథకం నేరుగా ఆర్టీసీలే విద్యుత్తు బస్సులను కొని నడిపే విధంగా సవరణలు చేయాలని,అందుకు ప్రభుత్వం కూడా ఆర్టీసీలకు అవసరమైన నిధులు సమకూర్చాలని, ఆ పథకంలో భాగంగా ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు ఇస్తున్న సబ్సిడీలు,ఇన్సెంటివులు ఆర్టీసీలకు చెందే విధంగా సవరణలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్ టియుసి) రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల పథకం నేరుగా ఆర్టీసీలకు లాభం,తద్వారా ప్రజలకు ప్రయోజనం కలిగేలా ఉండాలన్నారు. తెలంగాణ ఆర్టీసీకి అనేక రకాల బస్సులను ప్రవేశపెట్టి సమర్ధవంతంగా నడిపిన చరిత్ర ఉందని అందుకని విద్యుత్తు బస్సుల కొనుగోలు మరియు నిర్వహణ కూడా సంస్థ చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వ విద్యుత్ బస్సుల పథకంలో వెంటనే సవరణలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల మేరకు ఆర్టీసి బస్సులను పెంచాలని,హరితహారం,నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం క్రింద నిధులు ఆర్టీసికి ఇవ్వాలని, మోటార్ వాహన చట్టం(ఎం.వి.యాక్ట్) 2019లో సవరణ చేయాలని ఆర్టీసీలకు, కార్మికులకు ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఉన్న విద్యుత్ బస్సుల పథకంలో కేంద్ర ప్రభుత్వం సవరణలు చేసేంతవరకూ కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ సైదులు,బి.భాస్కర్, నరసింహాచారి, పుష్ప, ఉమారాణి,సత్యావతి, కల్పన, పద్మ,భాగ్యలక్ష్మి,రంగా శ్రీను,కృష్ణయ్య, శంకర్, బుగ్గవీటి లింగమూర్తి,వై.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 27న సమ్మె నోటీస్

- **హైదరాబాద్ బస్ భవన్‌కు కార్మికులు తరలిరావాలి!**
- **రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు**

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

టీజీఎస్ ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజియన్ కౌన్సిల్ సమావేశం తేదీ 25 జనవరి 2025న సిపిఐ ఆఫీస్ గిరి ప్రసాద్ భవన్ ఖమ్మం నందు ఉదయం 11 గంటలకు ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ అధ్యక్షులు గుడిబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి.అప్పారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని గత 12 నెలలుగా అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించిన ఈ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించుటలేదని, కాలుష్య రహిత ఎలక్ట్రికల్ బస్సుల పేరుతో జేబీఎం అల్ట్రాటెక్ ప్రైవేట్ సంస్థల బస్సులను ఆర్టీసీలోకి తీసుకొని వచ్చి ప్రవేశ పెట్టడం వలన సమస్త మనుగడకే ప్రమాదం వచ్చిందని తెలియజేసినారు. ఎలక్ట్రికల్ బస్సులను ఆర్టీసీ సంస్థకె కేటాయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొనుగోలు చేసి ఇవ్వాలని కోరినారు. ఎలక్ట్రికల్ బస్సులలో కండక్టర్ డ్రైవర్తోపాటు మెయింటెనెన్స్ సిబ్బంది కూడా ఆర్టీసీ వారే ఉండాలని తెలియజేసినారు. ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వ



ఉద్యోగులతో సమానంగా జీతభత్యాల సవరణ చేయాలని,2021 వేతన సవరణ చేయాలని, 2017 వేతన సవరణ బకాయిలతో పాటు అన్ని డీఏ ల ఏరియర్స్ బకాయిలను చెల్లించాలని, చనిపోయిన ఉద్యోగులు, మెడికల్ అన్ఫిట్ అయిన ఉద్యోగుల  పిల్లలకు ఇచ్చే ఉద్యోగాలను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలని,గత ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగాలు కోల్పోయిన ఉద్యోగులందరికీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేసినారు. రిటైర్ అయిన ఉద్యోగులకు సెటిల్మెంట్ డబ్బులను వెంటనే చెల్లించాలని, సిసిఎస్, ఎస్ అర్ బీ ఎస్, ఎస్ బీ టీ, పీఎఫ్‌లకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరినారు. ఈ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో తేదీ 27 జనవరి 2025న రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్టీసీ యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇవ్వనున్నట్టు తెలియజేసినారు. ఖమ్మం రీజియన్‌లో ఏడు డిపోల నుండి అధిక సంఖ్యలో కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి సమ్మె నోటీస్ ను ఇవ్వటానికి హైదరాబాద్ బస్సులో వద్దకు తరలిరావాలని కోరినారు. ఈ కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్ మాట్లాడుతూ రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోలలో యాజమాన్యం కిలోమీటర్లను పెంచి మూడు రోజుల పని దినాలను రెండు రోజులకు కుదిరించడం వలన కార్మికుల పై పని ఒత్తిడి పెరిగి ఆరోగ్యాలు పాడవుతున్నాయని, రీజనవ్యాప్తంగా ఉన్న ఖాళీలను భర్తీ చేయకపోవడం వలన అన్ని కేటగిరీల కార్మికులపై తీవ్రమైన పని ఒత్తిడి పెరుగుతుందని, రీజినల్ మేనేజర్ గారి దగ్గర డిప్యూటీ రీజినల్ మేనేజర్ గారి దగ్గర ఉన్న అన్ని రకాల కార్మికుల అప్పీలను వెంటనే క్లియర్ చేయాలని కోరినారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రీజనల్ మేనేజర్ గారు సానుభూతితో పరిశీలించాలని లేనియెడల సమస్యల కోసం పోరాడవలసి వస్తుందని తెలియజేసినారు. ఈ సమావేశంలో ఎంప్లాయిస్‌యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణ కుమారి రాష్ట్ర కార్యదర్శులు తిమ్మినేని రామారావు,కందుల భాస్కరరావు,గూడూరు సత్యనారాయణ, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాటూరు రామచంద్రరావు మరియు ఏడు డిపోల అధ్యక్ష కార్యదర్శులు దేశ బోయిన జగన్నాథం,బేతంపూడి బుచ్చిబాబు, గోపాల్ రావు, షేక్ నాగుల్ మేరా, రమేష్ బాబు R.N. సింగ్, విజయ్ కుమార్, రమణ రావు, అనిత, సలోమి, పద్మ, దామాల. లాజర్, పెద్దిపాక. వెంకటేశ్వర్లు,జుజ్జుకూరి.కిరణ్ కుమార్‌తో పాటు 60 మంది కార్మికులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఎమ్మెల్యే బండారి ఆహ్వానం

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం కలిసి తన కూతురు పెళ్లికి రావలసిందిగా ఆహ్వానిస్తూ శుభలేఖ ఇచ్చారు. బండారి లక్ష్మారెడ్డి-మమతల కుమార్తె అలేఖ్యారెడ్డి పెళ్లి సోలిపురం వెంకటరెడ్డి-భాగ్యరేఖల కుమారుడు శివదినేష్ రెడ్డితో వచ్చే నెల 15వతేదీ జరుగుతుంది. మేడ్చల్ జిల్లా శామీర్ పేట మండలం అంతాయ్ పల్లి ఎస్ఏన్ఆర్ పుష్ప కన్వెన్షన్ హాలులో ఫిబ్రవరి 15వతేదీ ఉదయం 11గంటలకు జరిగే తన కూతురు పెళ్లికి హాజరు కావలసిందిగా కోరుతూ ఎంపీ రవిచంద్రను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆహ్వానించారు.



# ఎంపీ వద్దిరాజు కుటుంబ సభ్యులతో కలిసి పుట్టినరోజు వేడుకలు



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆయన చేత కేక్ కట్ చేయించారు. ఖమ్మంలో సన్నిహితులు, శ్రేయోభిలాషులు, అభిమానుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్న తర్వాత ఎంపీ రవిచంద్ర శుక్రవారం రాత్రి హైదరాబాద్ నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కేక్ కట్ చేశారు. ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్-సమంత, కుమారుడు అనిరుధ్, కూతురు అపూర్వలతో కలిసి ఈ వేడుకలకు హాజరై పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర కుమారులు-కోడళ్లు వద్దిరాజు నిఖిల్ చంద్ర-అనీల, వద్దిరాజు నాగరాజు -డాక్టర్ అర్చిత,వద్దిరాజు ప్రీతమ్ కూతురు-అల్లుడు డాక్టర్ గంగుల గంగాభవాని-సందీప్, మనవళ్లు గంగుల సనవ్, గంగుల సౌరవ్, మనుమరాలు వద్దిరాజు సహస్రిక, మనవడు వద్దిరాజు సమర్ధులు ఈ వేడుకలలో పాల్గొని హ్యాపీ బర్త్ డే చెప్పారు.

## ఎంపీ వద్దిరాజుకు శుభాకాంక్షలు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**





రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, మాజీ ఎంపీ వీ.హనుమంతరావు శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ రవిచంద్ర నివాసానికి హనుమంతరావు శుక్రవారం రాత్రి తన సన్నిహితులు సోమనారాయణతో కలిసి వచ్చి శుభాకాంక్షలు చెప్పారు. అలాగే, సన్నిహితులు కూసం శ్రీనివాస్, అనిల్,శాంతి కుమార్,సాగర్,ఏంఆర్పీఏస్ రాష్ట్ర నాయకుడు అందె రవికుమార్ తదితర ప్రముఖులు ఎంపీ రవిచంద్రకు పుష్పగుచ్ఛాలిచ్చి, శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు



**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు తమ మానవత్వాన్ని చాటుకున్నారు. శనివారం తమకు అర్హత ఉన్న తమకు వద్దని తమకు కేటాయించిన రెండిళ్ళు నిరుపేదల కేటాయించాలని దాతృత చాటుకున్నారు. గ్రామానికి చెందిన మధిర శ్రీనివాస్ రెడ్డి ఇనుకుళ్ళ సుధాకర్ రెడ్డి లకు గత రెండు రోజుల క్రితం ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయి  గ్రామంలో అర్హత ఉండి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కానీ నిరుపేదలకు ఇవ్వాలని లిఖిత పూర్వకంగా పంచాయతీ కార్యదర్శి కి వినతి సమర్పించారు. గ్రామంలో ఇల్లు మంజూరైన తమకు వద్దని నిరుపేదలకు కేటాయించాలని కోరిన శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డిని గ్రామ ప్రజలు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇనుకుళ్ళ నాగ సురారెడ్డి, అలవాల జనార్ధన్  అలవాల వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.